క్లుప్తంగా

మంత్రి పొన్నంకు సన్మానం



వేములవాడ : పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

ముస్తాబాద్: మండలంలోని కాంగ్రెస్ నాయకులు సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సిద్దిపేటలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి పదవి చేపట్టి మొదటిసారిగా సిద్దిపేటకు వచ్చిన సందర్భంగా ఆయనను కలిసి సన్మానించినట్లు దీటి నర్సింలు తెలిపారు. మండల అభివృద్ధిపై మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో యాగండ్ల మల్లేశ్, మాదూరి కిషన్, వేముల వెంకట్, మచ్చ కొండయ్య తదితరులున్నారు.

వేములవాడ: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను వేములవాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగారం వెంకటస్వామి, మాజీ ధర్మకర్త అరుణ్‌తేజాచారి సోమవారం కలిశారు. రాజన్న ప్రసాదం అందించారు.

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొన్నం ప్రభాకర్‌ను సిద్దిపేటలోని పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రిని శాలువాతో సత్కరించారు. జిల్లా కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గౌస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా టీం రేవంత్‌రెడ్డి గూడ విజయ్‌రెడ్డి తదితరులున్నారు.

తిరుమలలో 'ఆది'కి ఘనస్వాగతం



వేములవాడ : వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సోమవారం ఘనంగా స్వాగతం పలికారు. కొండపైకి చేరుకున్న ఆది శ్రీనివాస్‌ను సత్కరించి ప్రత్యేక దర్శనం అవకాశం కల్పించారు. అనంతరం స్వామి వారి ప్రసాదం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉడిపి శ్రీపాలిమరు మఠాధిపతి శ్రీ విద్యాధీశ తీర్థ స్వామిజీతో ఆశీర్వచనాలు అందించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముస్తాబాద్: ముస్తాబాద్, బందనకల్, తెర్లుమద్ది, పోతుగల్, చిప్పలపల్లి, మోహినికుంట విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని సెస్ ఏఈ రఘు తెలిపారు. ట్రాన్స్‌కో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

15న ఉపాధిహామీ సామాజిక తనిఖీ

బోయినపల్లి: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఈనెల 15న మండలంలో చేపట్టిన ఉపాధిహామీ పథకం పనులపై 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఈజీఎస్ ఏపీవో వనం సబిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో నవంబర్ 2021 నుంచి 2023 మార్చి వరకు చేపట్టిన పనులను సామాజిక తనిఖీ బృందం ఈనెల 6నుంచి 14వరకు ఆయాగ్రామాల్లో తనిఖీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

పూడికతీత పనులు పూర్తిచేయిస్తాం

ఎల్లారెడ్డిపేట: సింగసముద్రం కనెక్టింగ్ కాలువల పూడికతీత పనుల కమిటీ చైర్మన్‌గా మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాల్‌రాజ్ యాదవ్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంచాయతీ కార్యాలయంలో ఆయకట్టు రైతులు సమావేశమై ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగసముద్రం కనెక్టింగ్ కాలువల పూడికతీతను ఉపాధిహామీ కూలీల ద్వారా తీపించినట్లు తెలిపారు. కాలువల పూడికతీత విషయంలో సమస్యలుంటే రైతులు తనను సంప్రదించాలన్నారు. పంటల సాగుకోసం సకాలంలో నీరందించేందుకు ఉపాధి కూలీలు కాలువ పూడికతీత పనులు చేయాలన్నారు. తొందర్లోనే పూడికతీత పనులు పూర్తిచేసి రైతులకు సాగునీటిని విడుదల చేస్తామని తెలిపారు.

సమయపాలన పాటించాలి

తంగళ్లపల్లి(సిరిసిల్ల): ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఎంపీపీ వుట్కూరి వెంకటరమణ రెడ్డి అన్నారు. సోమవారం ఇల్లంతకుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. సిబ్బంది విధులకు హాజరుకాకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. విధుల్లో సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోడ్డంతా గుంతలమయం

- ఇబ్బంది పడుతున్న వాహనదారులు, రాజన్న భక్తులు
- నిత్యం రద్దీతో ట్రాఫిక్ జామ్
- తారురోడ్డు వేయాలని విజ్ఞప్తి



వేములవాడలో గుంతలమయంగా రోడ్డు

వేములవాడఅర్బన్: దక్షిణకాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ రాజన్న పుణ్యక్షేత్రానికి పలుప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివస్తుంటారు. నిత్యం భక్తులు, పట్టణవాసులతో రద్దీగా ఉండే ఈ రహదారి గుంతలమయం కావడంతో ప్రయాణికులు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చొరవ తీసుకొని తారురోడ్డును వేయాలని కోరుతున్నారు.

నిత్యం రద్దీగా..

వేములవాడ మూలవాగు బ్రిడ్జినుంచి రాజన్న ఆలయం వరకు ఉన్న ప్రధాన రహదారి వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు తారు రోడ్డు గుంతలమయంగా మారింది. రోడ్డుకిరువైపులా దుకాణాలు ఉండటంతో ప్రయాణికుల రద్దీ ఉంటుంది. పట్టణ, పల్లె ప్రజలు కూడా ఈ దారి వెంట ఉన్న దుకాణాల్లో అవసరమైన సామగ్రి కోసం వస్తుంటారు. దీంతో ఈ రహదారి ఎప్పుడు రష్‌గా కనిపిస్తుంది. అసలే రహదారి ఇరుకుగా ఉండటం రోడ్డు గుంతలమయంగా ఉండటంతో పాదచారులకు ఇబ్బందిగా మారింది. ట్రాఫిక్ జాం కూడా ఎక్కువగా ఉంటుంది. అధికారులు ఈ ప్రధానదారికి తారురోడ్డు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆలయం వరకు కాలినడకన

రాజన్న దర్శనానికి వచ్చే భక్తులు వేములవాడ బస్టాండ్ నుంచి స్వామివారి ఆలయం వరకు కాలినడకగా ఈ ప్రధానదారి నుంచి వస్తుంటారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు చెప్పులు లేకుండా ఆలయం వరకు నడుచుకుంటూ వస్తుండటంతో కంకర తేలిన రోడ్డుతో ఇబ్బంది పడుతున్నారు.

దుమ్ము లేస్తోంది



పట్టణంలోని రాజన్న ఆలయ ప్రధానదారి గుంతలుపడి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. కంకరతేలిన రోడ్డుపై వాహనాలు వెళ్తుంటే దుమ్ము, ధూళి లేచి దుకాణాల్లోకి వస్తోంది. బీటీ రోడ్డు వేయాలి.

– ఎగిని రమేశ్, దుకాణదారుడు, వేములవాడ

అవస్థలు పడుతున్నారు



భారీ వర్షాలకు రోడ్డంతా గుంతలమయంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతం నుంచి వెళ్లాలంటే వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. భక్తులకు సైతం ఇబ్బందిగా మారింది. అధికారులు రోడ్డు వేయాలి. .

– సాయిలు, వేములవాడ

తారు రోడ్డువేయాలి



పట్టణంలోని రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులు ఈ రహదారి వెంటే వస్తుంటారు. అసలే ఇరుకు రహదారి ఇరుకుగా ఉంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే ఇక్కట్లకు గురవుతున్నారు. తారు రోడ్డు వేసి సమస్యను పరిష్కరించాలి.

– రమేశ్ వేములవాడ

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన

- పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్లటౌన్: పదేళ్లుగా జిల్లాలో బీఆర్‌ఎస్ అండతో ల్యాండ్ మాఫియా కొనసాగిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం సిరిసిల్ల పద్మశాలీ కల్యాణ మండపంలో నిర్వహించిన పట్టణ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో కేటీఆర్‌కు మెజార్టీ వచ్చినా నైతిక విజయం తనదేనన్నారు. రానున్న పంచాయితీ, పార్లమెంటు, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు. బీఆర్‌ఎస్ వైఫల్యాలపై విసిగిపోయారని, కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందన్నారు. ఆరు గ్యారంటీలు త్వరలోనే అమలవుతాయని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై తెలపాలన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు నాగుల సత్యనారాయణగౌడ్, ముఖ్య నాయకులు గడ్డం నర్సయ్య, వైద్య శివప్రసాద్, ఎల్లె లక్ష్మీ నారాయణ, గోలి వెంకటరమణ, సూర దేవరాజు, కణిమేని చక్రధర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, వెల్ముల స్వరూప, ఆడెపు చంద్రకళ, మ్యాన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి

గంభీరావుపేట: మహిళా ప్రజాప్రతినిధులను అగౌరవపర్చే విధంగా కాంగ్రెస్ నాయకుడు కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడటం తగదని ఎంపీపీ వంగ కరుణ, జెడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ అన్నారు. మండలకేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కేకే మహేందర్‌రెడ్డి ఎంపీపీ, జెడ్పీటీసీలను అగౌరవపరుస్తూ మాట్లాడారని, మరోసారి ఇలాంటి పునరావృతం కాకుండా ఉండాలన్నారు. కేటీఆర్, కొండూరు రవీందర్‌రావుల నేతృత్వంలో తాము మండల సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. మండలంలో జరిగిన అభివృద్ధిని చూడాలన్నారు. బీఆర్‌ఎస్ మండల, పట్టణశాఖ అధ్యక్షులు వెంకటస్వామిగౌడ్, వెంకటి యాదవ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు లతారెడ్డి, సెస్ డైరెక్టర్ నారాయణరావు, నాయకులు దయాకర్‌రావు, రాజారాం, సురేందర్‌రెడ్డి, లక్ష్మణ్, రాజనర్సు, రాజు, బాలకిషన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

చందాలతో అంత్యక్రియలు



రోదిస్తున్న కుటుంబ సభ్యులు

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మండలంలోని ఇందిరమ్మ కాలనీ గ్రామం సారంపల్లిప్లాట్స్‌లో నివసిస్తున్న మేరుగు వెంకటేశం(45) అనే నిరుపేద చేనేత కార్మికుడు సోమవారం అనారోగ్యంతో కన్నుమూశాడు. నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేకపోవడంతో పలువురు దాతలు ఆర్థికసాయం అందించారు. బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బొల్లి రామ్మోహన్ రూ.10వేలు, బండి చైతన్య రూ.వెయ్యి, ఎగుమామిడి కృష్ణారెడ్డి, మచ్చ శ్రీనివాస్‌రెడ్డి, పర్శరాములు రూ.500 చొప్పున అందజేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు సౌమ్య(20), శరణ్య(13) ఉన్నారు.

మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు



డ్రంకెన్ డ్రైవ్ చేస్తున్న ఎస్సై సుధాకర్

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మద్యంతాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇల్లంతకుంట ఎస్సై దాస సుధాకర్ అన్నారు. సోమవారం రాత్రి ముస్కానిపేట రోడ్డులో వాహనాల తనిఖీ, డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మద్యంతాగి వాహనం నడిపిన ముస్కానిపేటకు చెందిన ఓరగంటి రాజేశంపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని, ట్రాఫిక్ నిబంధనలు పాటించని 31 వాహనాలపై రూ.4,180 జరిమానా విధించామన్నారు. తనిఖీల్లో ఏఎస్సైలు సంజీవరావు, మోతిరాం, హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, కానిస్టేబుళ్లు కుంట శ్రీనివాస్, శ్రీకాంత్ ఉన్నారు.

వీర్నపల్లి: మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఏఎస్సై రాజిరెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో డయల్ 100పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ.. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, గుర్తు తెలియని వ్యక్తులు సంచరించినా 100కు సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ వాహనానికి పత్రాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పశువులు మృతి

తంగళ్లపల్లి: సారంపల్లిలో విద్యుత్ తీగలు తగిలి మూడు పశువులు మృతిచెందాయి. బద్దెనపల్లికి చెందిన కాపరి ఆరేటి కొమురయ్యకు చెందిన మూడు పశువులను సోమవారం మేతకు తీసుకెళ్లగా సారంపల్లి తిరుమన్‌కుంట కట్టపై విద్యు త్ తీగలు తగిలి మూడు పశువులు మృతిచెందా యి. బాధిత కుటుంబానికి విద్యుత్‌శాఖ ద్వారా నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవాలి

బోయినపల్లి(చొప్పదండి): మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో మంగళవారం వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని సెస్ వినియోగదారుల సమస్యల పరిష్కార విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు సెస్ ఎండీ ఎస్. సూర్యచంద్రరావు, బోయినపల్లి సెస్ ఏఏఈ జి. ప్రశాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ టౌన్, వేములవాడరూరల్, చందుర్తి, కోనరావుపేట, బోయినపల్లి మండలాల పరిధిలోని సెస్ వినియోగదారులు విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. సమావేశంలో సీజీఆర్‌ఎఫ్ నిజామాబాద్ చైర్‌పర్సన్ ఈశ్వరయ్య హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల సెస్ వినియోగదారులు విద్యుత్ వినియోగదారుల సద్విని యోగం చేసుకోవాలని సెస్ ఎండీ. సూర్యచంద్రరావు, సెస్ ఏఏఈ ప్రశాంత్ కోరారు.

వేములవాడరూరల్: మండలంలోని రైతు వేదికలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు వేములవాడ రూరల్ సెస్ ఏఈ నగేశ్ తెలిపారు. వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని కోనరావుపేట, వేములవాడ టౌన్, వేములవాడ రూరల్, బోయినపల్లి, చందుర్తి మండలాల నుంచి విద్యుత్ వినియోగదారులు సమావేశానికి హాజరై సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

కోనరావుపేట: మండలకేంద్రంలోని రైతు వేదికలో విద్యుత్ వినియోగదారులు సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు సెస్ ఎండీ సూర్యచంద్రరావు తెలిపారు. వేములవాడ సబ్‌డివిజన్ పరిధిలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి విద్యుత్ వినియోగదారులు హాజరై వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని కోనరావుపేట, వేములవాడ టౌ న్, వేములవాడ రూరల్, బోయినపల్లి, చందుర్తి మండలాల వినియోగదారులు హాజరుకావచ్చన్నారు.

రుద్రంగి: కోనరావుపేట రైతు వేదికలో సిరిసిల్ల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు సెస్ ఏఈ రాకేశ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పరామర్శ

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్ దార్ల కీర్తన మామ వీరేశం ఇటీవల మృతిచెందాడు. సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

వేములవాడ: మండలంలోని సారంపల్లి ఇందిరమ్మనగర్ కాలనీకి చెందిన మెరుగు వెంకటేశం టెక్స్‌టైల్స్ పార్క్‌లో దినసరి కూలీగా పనిచేస్తూ ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్ల ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో ద హన సంస్కారాల కోసం మై వేములవాడ చా రిటబుల్ ట్రస్ట్ బృందం దాతల నుంచి వి రాళాలు సేకరించి రూ.10వేలు ఆర్థికసాయంగా అందజేశారు. మధు మహేశ్, తాళ్లపల్లి ప్రశాంత్, ప్రతాప నటరాజ్, పొలాస రాజేందర్, హనుమాండ్లు తదితరులున్నారు.

ఆలయంలో పూజలు

ముస్తాబాద్: మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరుతూ మండలంలోని పోతుగల్ శ్రీ శివకేశవ ఆలయంలో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నాళ్ల చారి, ఎరవెల్లి చంద్రశేఖర్‌రావు, రఘు, మాచర్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

'అవినీతి బయటపడుతుందనే ఫైళ్లు మాయం'

సిరిసిల్లటౌన్: ఇన్నేళ్లు అవినీతిలో కూరుకుపోయిన మాజీ మంత్రులు తమ నిజస్వరూపం బయటపడుతుందనే ఫైళ్లు మాయం చేస్తున్నారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిట్టల భూమేశ్ అన్నారు. సోమవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ మరింత బలోపేతమవుతుందని, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు వరదవెల్లి స్వామిగౌడ్, తాటిపల్లి అంజన్న, లింగంపల్లి మధుకర్, అరికల రమేశ్, మేర్గు రాజు, కోలపురం సురేశ్, భాను, ప్రేమ్ కుమార్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలం సిరికొండ గ్రామానికి చెందిన పందిల్ల శంకరయ్య ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబానికి గల్ఫ్ అసోసియేషన్ యూత్ సభ్యులు సోమవారం 50 కిలోల బియ్యం అందజేశార

ఎమ్మెల్యే కవ్వంపల్లిని కలిసిన నాయకులు



ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను సోమవారం ఇల్లంతకుంట మండలానికి చెందిన పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడి నరేశ్, ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు జెట్టి యశ్వంత్ కుమార్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌరవేని శ్రీకాంత్, జెట్టి వినోద్, సోషల్ మీడియా ఇన్‌చార్జి చీర్లవంచ సాయి వర్మ, ఫిషరీస్ చైర్మన్ జెట్టి మల్లేశం తదితరులున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్సై రాజు

సిరిసిల్లటౌన్: ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు అన్నారు. సోమవారం పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులతో రోడ్డు సేఫ్టీపై అవగాహన ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌక్‌లో ట్రాఫిక్ ఎస్సై మాట్లాడారు. ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు వివరించారు. హెల్మెట్ ధరించి, సీట్ బెల్ట్ పెట్టుకున్న వాహనదారులకు విద్యార్థులతో పువ్వులు అందించారు. పాఠశాలల కరెస్పాండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): మండలంలోని రాచర్ల బొప్పాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. గతనెల 1నుంచి కరీంనగర్ జిల్లా ఆకునూర్‌లో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి అండర్ 14లో మొదటిస్థానంలో నిలిచారు. పాఠశాలలోని రిషిక, మాధవి, సంయుక్త, గణేశ్, రవికాంత్ విద్యార్థులు పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ పంతం ప్రభాకర్ తెలిపారు. ఈనెల 12నుంచి మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులను సర్పంచ్ పాశం సరోజన, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్, ఉపాధ్యాయులు అభినందించారు.

కార్మిక నేత కనుకయ్య అస్తమయం

- నాలుగు దశాబ్దాల పాటు ప్రజాజీవితం
- సంతాపం తెలిపిన కేటీఆర్, కార్మిక నాయకులు
- కార్మిక నేతకు కన్నీటి వీడ్కోలు



కనుకయ్య (ఫైల్)

సిరిసిల్ల: సిరిసిల్ల కార్మిక నాయకుడు, కమ్యూనిస్ట్ ఉద్యమకారుడిగా పోరాడిన తవుటు కనకయ్య (82) సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. సిరిసిల్ల గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడిగా రెండు పర్యాయాలు, మున్సిపల్ కౌన్సిలర్‌గా, వైస్ చైర్మన్‌గా నాలుగు దశాబ్దాల పాటు ఉన్నారు. 1980–1990లో పట్టణంలోని బీవైనగర్, సుందరయ్యనగర్, ఇందిరానగర్, తారక రామానగర్ ప్రాంతాల్లోని పేదలకు అప్పటి ఎమ్మెల్యే చెన్నమనేని రాజేశ్వర్‌రావుతో కలిసి పట్టాలు ఇప్పించేందుకు కృషిచేశారు. భార్య తవుటు రుక్కమ్మ సైతం మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పనిచేశారు. కనకయ్యకు ఇద్దరు కుమారులున్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని, సేవలను పలువురు కార్మిక నాయకులు స్మరించుకున్నారు.

కేటీఆర్, పలువురు నాయకుల సంతాపం..

తవుటు కనకయ్య మృతిపట్ల సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు సంతాపం తెలిపారు. తెలంగాణ రచయిత వేదిక ప్రతినిధులు జూకంటి జగన్నాథం, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి.స్కైలాబ్‌బాబు, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, పార్టీ నాయకులు నాగుల సత్యనారాయణగౌడ్, వైద్య శివప్రసాద్, సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేశ్, కోడం రమణ, నాయకులు జవ్వాజి విమల, సూరం పద్మ, మున్సిపల్ కౌన్సిలర్లు సంతాపం తెలిపారు.

యథేచ్ఛగా ఇసుక రవాణా

- చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు
- చర్యలు తీసుకోవాలని పలువురి డిమాండ్



వేములవాడ నుంచి ట్రాక్టర్‌లో తరలిస్తున్న ఇసుక

వేములవాడరూరల్: వేములవాడ మూలవాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. కొన్నినెలలుగా ఇసుకదందాకు అధికారులు చెక్‌పెట్టగా ఇటీవల ఎన్నికల సమయంలో పట్టించుకోకపోవడంతో జోరుగా ఇసుక రవాణా సాగుతోంది. కొందరు అధికారులు ట్రాక్టర్ యజమానుల నుంచి మామూళ్ల వసూలు చేస్తూ చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులకు తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సెలవురోజుల్లో..

అనుమతులు లేకుండా కొందరు ఇసుక వ్యాపారులు సెలవురోజుల్లో ఇసుక తరలిస్తున్నారు. వేములవాడ మూలవాగులోకి ట్రాక్టర్ దిగగానే అధికారికి ముడుపులు అందజేస్తూ అడ్డూ అదుపులేకుండా ఇసుక వ్యాపారం చేస్తున్నారు. ట్రాక్టర్‌కు రూ.2వేల చొప్పున రోజూ ఒప్పందం మేరకు ట్రాక్టర్ యజమానులు ఈ అక్రమ రవాణా కొనసాగిస్తున్నట్లు తెలిసింది. రోజూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లు మూలవాగు నుంచి ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టి ఇసుక అక్రమ రవాణాకు వేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం



వేములవాడ మూలవాగు నుంచి ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వలేదు. ఎన్నికలకు ముందు ఇచ్చినా ఇప్పుడు ఎలాంటి అనుమతులు లేవు. ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటాం

– సుజాత, తహసీల్దార్, వేములవాడరూరల్